# తెలంగాణ తేజ

పబ్లికేషన్స్ : తెలంగాణ

National telugu Daily





సంపుటి : 19 సంచిక : 357 శుక్రవారం 26-09-2025 Chief Editor : L. Swamy Rao పేజీలు : 4+ 8 వెల : 2


### మద్యం కుంభకోణం కేసులో

## మాజీ సీఎం కుమారుడు అరెస్ట్



**చత్తీష్ఘడ్, సెప్టెంబర్ 25:**
మద్యం కుంభకోణం కేసులో ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత భూపేశ్ బగేల్ తనయుడు చైతన్య బగేల్‌ను అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేశాయి. ఇదే కేసులో జూల్కై 18న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనను అదుపులోకి తీసుకున్నది. దీంతో అప్పటి నుంచి ఆయన జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు. తాజాగా కోర్టు నుంచి ప్రొడక్షన్ వారెంట్ పొందిన ఏసీబీ తమ కస్టడీలోకి తీసుకున్నది. ఆయనతోపాటు మరొక నిందితుడి దీపెన్ చావ్డాను అక్టోబర్ 6 వరకు కోర్టు ఏసీబీ కస్టడీకి అప్పగించింది. గత జనవరిలో నమోదు చేసిన ఈ కేసులో అవినీతి, క్రిమినల్ కోణాలపై ఏసీబీ/ఈఓడబ్ల్యూ దర్యాప్తు కొనసాగిస్తున్నది. ఈ మొత్తం వ్యవహారం రూ. 2,500 కోట్లకు పైగా విలువైనదని ఆరోపణలు ఉన్నాయి. చైతన్య బగేల్ రూ.1000 కోట్ల విలువైన మద్యం సిండికేట్‌ను నడిపట్లు గుర్తించిమాని ఈడీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ సిండికేట్‌ను నిర్వహించడానికి దాని సభ్యులకు అప్పటి ఐఏఎస్ అధికారి అనిల్, వ్యాపారవేత్త అన్వర్ ధేబర్ సహకరించించినట్లు ఆరోపింది. 2019–2022 మధ్య భూపేష్ బగేల్ అధికారంలో ఉన్నప్పుడు ఈ కుంభకోణం జరిగిందని దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి.



# తెలంగాణలో కాంగ్రెస్‌కు కష్ట కాలమే



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:**
తెలంగాణలో ఉప ఎన్నికలు రాబోతున్నాయా.. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే ఏ పార్టీ ఎక్కువ సీట్లు గెలుచుకుంటుంది?.. అధికార పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుందా.. ప్రతిపక్ష పార్టీ తన స్థానాలను నిలుపుకుంటుదా.. ఈ ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం లభించింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అయితే ఈ వ్యవహారంపై గులాబీ పార్టీ ఏకంగా సుప్రీంకోర్టు దాకా వెళ్లడం.. ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించడం.. స్పీకర్ కు నోటీసులు ఇవ్వడం.. వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతో స్పీకర్ ఆ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. ఫలితంగా వారంతా కూడా కాంగ్రెస్ పార్టీలో చేరలేదని స్పీకర్ కు సమాధానం చెప్పారు. అయితే ఆ పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. వారి స్థానాలలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని స్పష్టం చేస్తోంది. ఎలాగూ ఆ పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారు కాబట్టి ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదని మరి కొంతమంది అంటున్నారు.

# తెలంగాణకు డబుల్ అలర్ట్

### పొంచి ఉన్న అతి భారీవర్షాలు



**హైద్రాబాద్, సెప్టెంబర్ 25:**
ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం గురువారం అల్పపీడనంగా, శుక్రవారం వాయుగుండంగా బలపడనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది శనివారం నాటికి తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదవుతాయని అంచనా వేశారు. గురువారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నల్లగొండ, సూర్యాపేటలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడిరచింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోకూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు కురుస్తాయని, 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడిరచింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రం భీం, మంచి ర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపా లపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి

**విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలి**

**అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**



**హైద్రాబాద్, సెప్టెంబర్ 25:**
రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ విభాగం హెచ్చరికల నేపథ్యం లో, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాల ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారు లను ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలర్ట్‌గా ఉండి, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని చెప్పారు. అవసరమైన పక్షంలో, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని కాజ్‌వేలను పరిశీలించి, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందుగానే ట్రాఫిక్‌ను నిలిపివేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వేలాడుతున్న విద్యుత్ వైర్లను వెంటనే తొలగించి, ప్రాణనష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ, విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరారు. వర్షం కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు రోడ్లపైకి రావద్దని సూచించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రా, హెచ్ఎండబ్ల్యూఎస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# ప్రతి ఆయుధం మీద మేకిన్ ఇండియా

**చిప్‌ల నుంచి షిప్‌ల దాకా ఇక్కడే తయారీ**

**జీఎస్టీతో అన్ని ధరలు తగ్గాయి: మోదీ**

**గ్రేటర్ నోయిడా, సెప్టెంబరు 25:**
చిప్‌ల నుంచి షిప్‌ల వరకు దేశంలోనే అన్నీ తయారయ్యే విధంగా ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. దేశ రక్షణ వ్య వస్థకు సంబంధించి అన్ని ఆయుధాల విడిభాగాల మీద 'మేక్ ఇన్ ఇండియా' ముద్ర ఉండేటట్లు చూస్తామని ప్రకటించారు. గురువారం ఆయన ఢిల్లీ శివారులోని గ్రేటర్ నోయిడాలో ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, భారత సైనిక వ్యవస్థ కూడా దేశీయ ఆయుధాలనే కోరుకుంటోందని, ఇతర దేశాల మీద ఆధారపడకూడదనే అభిప్రాయంతో ఉందని తెలిపారు. రష్యా భాగస్వామ్యంతో ఉత్తరప్రదేశ్‌లో ఏకే–203 రైఫిళ్లను తయారు చేస్తున్నట్లు ప్రకటించారు.



వీటి ఉత్పత్తి త్వరలో ప్రారంభం అవుతుందన్నారు. యూపీలో కేవలం రక్షణ ఉత్పత్తుల కోసం ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారు: కేటీఆర్

**పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**

**స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపు**

**అందరితో మమేకం కావాలని, గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలన్న కేటీఆర్**



**హైద్రాబాద్, సెప్టెంబర్ 25:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, తెలంగాణ ప్రజానీకం బీఆర్ఎస్, కేసీఆర్ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈరోజు పార్టీ నేతలతో టెలికాన్ఫ రెన్స్ నిర్వహించిన ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపుని చ్చారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. అందరితో మమేకం కావాలని, గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. ప్రస్తుతం పల్లెల్లో నెలకొన్న పరిస్థితిని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా బీఆర్ఎస్ నేతలు బతుకమ్మ కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ

**100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఆర్ఎస్ఎస్ పంచ పరివర్తన్ దిశలో ముందు కొనసాగుతుంది**

**ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి**




**కరీంనగర్ సిటీ ( తేజ న్యూస్)**

పరమ పూజనీయ డా. కేశవరామ్ బలీరామ్ హెడ్గేవార్ 1925లో మహారాష్ట్రలోని నాగపూర్ లో కేవలం పది మందితో ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి అన్నారు. గురువారం రోజున తిమ్మాపూర్ ఖండ పర్ల పల్లి లో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1925 నుండి 2025 ఏళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానం పూర్తిగా దేశసేవకోసమే కొనసాగిందన్నారు. భారతీయ చరిత్ర సంస్కృతి, సాంప్రదా యాలను రక్షించడానికి , దేశ పరం వైభవ స్థితి కోసం ఆర్ఎస్ఎస్ వందేళ్ల గా పనిచేస్తుం దన్నారు. దేశంలో ఏ ప్రకృతి విపత్తులు. , అనుకోని ప్రమాదాలు సంభవించిన ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేసిన ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ యే అన్నారు. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ దిశలో సంఘం ప్రయాణాన్ని మొదలుపెట్టిందన్నారు. అందులో భాగంగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, సామాజిక సమరత, స్వదేశీ , పౌర నియమాలు / బాధ్యత లు అనే అంశాలతో ముందు కొనసాగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీ జి బి పర్లపల్లి శాఖ మేనేజర్ గుగులోతు తిరుపతి మాట్లాడారు. ,ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి, ఆర్ఎస్ఎస్ బాధ్యులు నర్సింగ్ జి, పర్లపల్లి ఉపఖండ ప్రముక్ బుడిగే రమేష్ జి తదితరులు పాల్గొన్నారు






# తేడాలు తొలగి సోదరభావంతో జీవించడం నిజమైన హిందూ ధర్మం

**ఎంపీ ఈటెల రాజేందర్**

**కంగ్టి సెప్టెంబర్ 25 ( తెలంగాణ తేజ న్యూస్)**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని బసవ ప్రదీప్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సుహాసిని పాదపూజ సభ నిర్వహించారు. సుహాసిని కార్యక్రమంలో భాగంగా 216 మంది దళిత మహిళలకు పాదపూజ చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం హిందూ సమాజంలో సమానత్వం సాంప్రదాయ విలువల ప్రాముఖ్యతను చాటి చెప్పడమే అని వీహెచ్పీ బాధ్యులు పేర్కొన్నారు. సభకు ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కొండాపూర్ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, విశ్వాత్మ నందగిరి స్వామి (గీత శ్రమపీఠం భద్రాచలం) సర్వేశ్వరంబిక శివయోగి (తెలంగాణ రాష్ట్ర ధర్మచార్య పీఠం ) హాజరయ్యారు. సభను ఉద్దేశించి సంగ్రామ్ మహారాజ్, విశ్వాత్మ నందగిరి స్వామి, సర్వేశ్వరాంబిక శివయోగి మాట్లాడుతూ హిందూ సమాజంలో ఐక్యత, మానవత్వం, పరస్పర గౌరవం ముఖ్యమని చెప్పారు. కులమత భేదాల వల్ల సమాజం విభజించుకుంటే బలహీనమవుతుంది. స్త్రీలకు, సుహాసినులకు ఉన్న గౌరవాన్ని యువతకు పరిచయం చేయడం మన అందరి బాధ్యత. సుహాసిని పాదపూజ మనకు మానవత్వం, సోదర భావాన్ని గుర్తు చేస్తుందని, ఒకరి పాదాలను మరొకరు కడిగి పూజించడం ద్వారా సమాజంలో ఐక్యత పెరుగుతుందని, భవిష్యత్తు తరాల కలిసిమెలిసి జీవించాలన్న సంకల్పం బలపడుతుందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేవలం అభివృద్ధి పనులకే కాకుండా, సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేస్తున్నారని తెలిపారు. గల్ఫ్ దేశాల్లో హిందూ దేవాలయాల నిర్మాణం మన జాతి గౌరవాన్ని పెంచింది. రాజకీయాలు, ఫోటోలు పక్కన పెట్టి, మనిషిని మనిషిగా చూడాలి, రక్తానికి కులం ఉండదు, కులానికి వేరే కళ్ళు ఉండవు, అందరం ఒకటే, సమాజంలో తేడాలు తొలగి,




సోదర భావంతో జీవించడం నిజమైన హిందూ ధర్మం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మహిళలను సత్కరించడం, వారికి పసుపు, కుంకుమ, తాంబూలం, వస్త్రాలు అందజేయబడ్డాయి. దళిత సువాసీనులు, ఇంత పెద్ద సభలో మమ్మల్ని సత్కరించడం గౌరవంగా అనిపిస్తున్నట్లు, మేము కూడా హిందూ సమాజంలో భాగమేనని గుర్తింపు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి పాద పూజలు సమాజాన్ని దగ్గర చేస్తాయని, పిల్లలకు మంచి సందేశం ఇస్తాయని అన్నారు. విహెచ్పి రాష్ట్ర అధ్యక్షుడు ధనుంజయ్ మాట్లాడుతూ.. ప్రతి సుహాసిని లక్ష్మీ స్వరూపమే అని, కులము, మార్గము, తేడాలు అన్ని పక్కన పెట్టి అందర్నీ సమానంగా గౌరవించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ద్వారా సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం, మానవత్వం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జన్వాడ సంగప్ప, అనుపమ రెడ్డి, రవి గౌడ్, రామ్ రెడ్డి, శంకర్ డాక్టర్, ఆంజనేయులు, మనోహర్, గంగారం మాల, మహానాడు తాలూకా అధ్యక్షుడు విశ్వనాథ్, శంకర్ రిపోర్టర్, సాయిరాం, రామకృష్ణ దత్తత్రియ,

# ప్రకృతితో తెలంగాణ మహిళల అనుబంధమే బతుకమ్మ

**- పువ్వులను దేవతగా కొలిచే ఏకైక పండుగ**

**- ఏరియా జీఎం రాధాకృష్ణ**



**మందమర్రి సెప్టెంబర్ 25 (తెలంగాణ తేజ న్యూస్)**

పువ్వులను దేవుళ్ళుగా కొలిచి, ప్రకృతితో విడదీయలేని విశిష్ట బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళలకు మాత్రమే సొంతమని ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ అన్నారు. మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో గురువారం మహిళా ఉద్యోగులతో నిర్వహించే బతుకమ్మ ఆటపాట సంబరాల వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రకృతితో మమేకమై తీరోక్క రంగుల పువ్వులను సేకరించి దేవతగా మలిచి పాటలతో కష్టసుఖాలను చెప్పుకుంటూ నృత్యాలతో సంబరాలు జరుపుకుంటూ వందల సంవత్సరాలుగా వస్తున్న బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళలకే సొంతమని ఉద్ఘాటించారు. విదేశీ పర్యటనలు చైనా దేశానికి వెళ్ళినప్పుడు మహిళలే అధిక శాతం అన్ని రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ కనిపించారని గుర్తు చేశారు. సింగరేణి సిఎండి బలరాం చొరవతో సింగరేణి వ్యాప్తంగా మహిళలకు ఉద్యోగాలు కల్పించడమే కాకుండా, మహిళా ఉద్యోగులకు సాధ్యం కానీ పని అంటూ లేదని భూగర్భగనుల్లో విధులు నిర్వహించడం, డంపర్ ఆపరేటర్ గా పనులు చేసేందుకు కూడా ప్రోత్సాహం అందించడం గొప్ప విషయమని అన్నారు. అనంతరం బతుకమ్మ ఆటపాట సంబరాలలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను అందజేశారు. విజయదశమి పండుగను ప్రజలు ఉద్యోగులు అందరూ సంతోషాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, ఇన్చార్జ్ పర్సనల్ మేనేజర్ ఎండి ఆసిఫ్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, జిఎం కార్యాలయంలోని అన్ని డిపార్ట్మెంట్ల హెచ్ఓడి లు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్‌కరే పుకార్ పూణే పెక్ట్‌కా కరో ధిక్కార్



**తేజ న్యూస్ (మహారాష్ట్ర)**

1932 సెప్టెంబర్ 24న గాంధీ అంబేద్కర్ల మధ్య పూణె యెర్వాడ జైలులో ఒప్పందం కుదిరింది. ఐతే 1932 ఆగస్టు 16న బ్రిటీష్ పీఎం రమ్సే మ్యాక్‌డొనాల్డ్ ప్రకటించిన "కమ్యూనల్ అవార్డు"లో అంటరాని వాళ్ళకి ప్రత్యేక సెపరేట్ ఎలక్టరేట్స్ అంటే ఓ వ్యక్తి జనరల్ మరియు సొంత క్యాటగిరికి చెందిన క్యాండిడేట్లకు ఒకొకటి చొప్పున 2ఓట్లు వెయుచ్చు. దీని వల్ల దళితుల స్వతంత్ర ప్రాతినిధిత్వం, రాజకీయ శక్తి ఆవిర్భవిస్తుంది. బ్రిటిష్ నుంచి పోరాడి సాధించిన ఆ గొప్ప "కమున్యల్ అవార్డు" ద్వారా అసెంబ్లీ పార్లమెంట్లో ఎస్సీ ఎస్టీలకు తగిన రాజకీయ ప్రాతినిధిత్వం లభిస్తుంది. అమ్ముడుపోయే నాయకులు తయారు కాకుండా చేస్తుంది. భవిష్యత్తులో సొంత కాళ్లపై నిలబడి పూలే షాహు అంబేద్కర్ల సిద్ధాంత రాజకీయ పార్టీని నిర్మించవచ్చనే లక్ష్యమే అవార్డు ముఖ్య ఉద్దేశ్యం. ఐతే దీనిని అనాటి కాంగ్రెస్ - గాంధీ వ్యతిరేకిస్తు యెర్వాడ జైలులో నిరాహార దీక్ష చేపట్టి అంబేద్కర్ ద్వారా అయిష్టంగా సంతకం చేయించడమే పూణే ఒప్పందం. ఇది ముమ్మాటికి దళితుల పాలిట చీకటి దినమని బహుజన్ సమాజ్ పార్టీ మాజీ రాజ్యసభ మెంబర్ రాజారాం దుయ్యబట్టారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో దళితులలో చెంచా నేతలను తయారు చేసే పెక్ట్ అని ఆనాడే మాన్యవార్ కాన్షీరామ్ తేల్చి చెప్పారన్నారు. నేడు కాంగ్రెస్ బీజేపీలు అనుసరిస్తున్న విధానం పూణే పెక్ట్ పరిణామాలని విమర్శించారు. బుధవారం పూణే సిటీలో బిఎస్పీ పశ్చిమ మహారాష్ట్ర రీజియన్ అధ్యక్షులు ఉల్లేష్ చల్వాది ఆధ్వర్యంలో పూణె పెక్ట్ పై సదస్సు నిర్వహించారు. ఇందులో మహారాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ సునీల్ డోంగ్రే, సిటీ అధ్యక్షులు అశోక్ గైక్వాడ్, కోఆర్డినేటర్ మహమ్మద్ షఫీక్ లతోపాటు సభకు 5జిల్లాల నుంచి భారీ జనం హాజరైయ్యారు. "బాబాసాహెబ్ కరే పుకార్- పూణే పెక్ట్ కా కరో ధిక్కార్" నినాదాలతో హాలంతా మార్మోగింది.

# దుర్గామాత పూజలో పాల్గొన్న - జిఎంలు



**రామగిరి తెలంగాణ తేజ :04**

సింగరేణి రామగుండం-3 ఏరియాలోని సి. హెచ్. పి నందు దుర్గామాత శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు పాల్గొని దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె. యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, అధికారులు పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, ఎస్టేట్స్ అధికారి కె. ఐలయ్య, మేనేజర్ రావుల పాపయ్య తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య కళాశాలలో ఘనంగా అట్లా బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ తేజ,చొప్పదండి:(సెప్టెంబర్26)**

చొప్పదండి మండల కేంద్రంలో నీ శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో గురువారం రోజున విద్యార్థులు,ఉపాధ్యాయులు అట్లా బతుకమ్మ వేడుకలనుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరెస్పాండెంట్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ పండుగ అని, తెలంగాణ ప్రజలు ప్రపంచములో ఎక్కడున్నా ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు. తెలంగాణ సంస్కృతి నీ ప్రతిబింబించే ఈ పండుగని ఆడపడుచులు ఆట పాటలతో జరుపు కుంటారు అని చెప్పారు.ఆ




తరువాత కళాశాల విద్యార్థిని లు బతుకమ్మ పాటలతో, కోలాటం తో ఆడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ %డ% డైరెక్టర్ గుండెటి వెంకటరమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్, వెంగళ హరిప్రసాద్,అధ్యాపక బృందం స్వప్న,జగన్,రాజేశం సతీష్, మౌనిక, రేఖ, వందన, లావణ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈత చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు

రామగిరి తెలంగాణ తేజ :05



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల శంకర్ గౌడ్ ఈత చెట్టు ఎక్కుతుండగా నిచ్చెన అదుపు తప్పి క్రింద పడడంతో గాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు, గౌడ కులస్తులు హాస్పిటల్ కు తరలించారు. నడుము తుంటి కి గాయం అవ్వటంతో ప్రస్తుతం కరీంనగర్లోని సన్ షైన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నట్లు గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం సత్యనారాయణ తెలిపారు.

## వైభోగంగా సప్త శతి చండీయాగం

పెగడపెల్లి సెప్టెంబర్ 25
తెలంగాణ తేజ న్యూస్



పెగడపెల్లి మండలం నామాపూర్ గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం అవార్ణలోని దుర్గ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాహ చండీ యాగం పండితులు ధీరజ్ ఆచార్య పరివేక్షణలో సాత్విక్ శర్మ హర్షిత్ ఆచార్య బృందం ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణ మధ్య అంగరంగా వైభోగరంగా కనుల పండుగగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం కొమురవెల్లి ఆనందం ప్రసున ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి**


**వర్షాల కారణంగా ప్రజలను అప్రమత్తం చేయాలి**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మందమర్రి సెప్టెంబర్ 25 (తెలంగాణ తేజ న్యూస్)
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితిలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామం గాంధారి ఖిల్లా సమీపంలో గండి పడిన చెరువును గురువారం మందమర్రి తహశీల్దార్ సతీష్ కుమార్, నీటిపారుదల శాఖ డీఈ శారద లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు కురుస్తున్న సందర్భంగా ఏర్పడే వరద పరిస్థితిలపై ముందస్తు సహాయ చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. చెరువుకు పడిన గండి కారణంగా నీటి ప్రమాదాలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మాడల్ స్కూల్ విద్యార్థినిల ఎంపిక



(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) సెప్టెంబర్ 25,
కబడ్డీ అసోసియేషన్ 35 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట మాడల్ స్కూల్(ఆదర్శ పాఠశాల) విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జీ గంగాధర్ , ఫిజికల్ డైరెక్టర్ మామిడి శ్రీనివాస్ లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.బాలికల విభాగంలో 10వ తరగతి చదువుతున్న కే శ్రీనిజ(వల్లంపట్ల),ఎం నిత్య(సోమారంపేట), పి వైష్ణవి(సిరికొండ)లు ఎంపికైనట్లు వారు తెలిపారు ఈ నెల 18 న, సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి, ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలోని ముప్కాల్ మండల కేంద్రంలో జరుగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపిపారు. ఎంపికైయిన విద్యార్థులను అమ్మ ఆదర్శ కమిటి చైర్ పర్సన్ గాదే పద్మ, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

# పల్లెల్లో బతుకమ్మ కళ తప్పింది



తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా
గ్రామాల పట్ల కాంగ్రెస్ సర్కారు చిన్నచూపు పెండింగ్ బిల్లులను చెల్లించాలి ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయం బీఆర్ఎస్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సోమిరెడ్డి. సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, పాపయ్య మాజీ సర్పంచ్ లు ఆంజనేయులు, ఉమేష్, నరేష్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్. గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉంది బతుకమ్మ, దసరా పండుగ ఏర్పాట్లు లేవుపారిశుద్ధ్య నిర్వహణ పనులు లేక దుర్గంధంతో పల్లెలుచెత్త వాహనాలు పని చేస్తలేవుప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు డబ్బులు లేక పల్లెలు నిర్వీర్యం గా మారాయి గ్రామాల్లో పండుగ వాతావరణం లేదు కేసీఆర్ హయాంలో చెరువుల వద్ద బతుకమ్మ ఏర్పాట్లు చేశారు. ఇప్పుడు పరిస్థితి రివర్స్ ఉందిఅధికారులు పట్టించుకోవడం లేదు. నిధుల కొరత అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజలు పండుగ ఎలా చేసుకోవాలిచెరువుల వద్ద ఏర్పాట్లు. బతుకమ్మ ఘాట్ కు రంగులు లేక వెలవెల గా ఉంది కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లో వైఫల్యంబతుకమ్మ చీరలు లేవు గత ఏడాది ప్రభుత్వం మహిళలకు రెండు చీరెలను ఇస్తామని హామీ ఇచ్చారు హామీ ఎగ్గొట్టారు యుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ గత సర్పంచ్ చేసిన పనులకు నిధులు మంజూరు చేయాలి గ్రామీణ వ్యవస్థ నిర్వీర్యం అయింది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు గ్రామ కార్యదర్శి మీద ప్రభుత్వం వత్తిడి సరికాదని. డబ్బులు ఇవ్వకుండా పనులు ఎలా చేస్తారు గ్రామ పంచాయతీ లకు నిధులు ఇవ్వాలి మొత్తంగా 4 చీరెలు బాకీ ఉంది ప్రభుత్వం సంక్రాంతి కి చీరెలు ఇచ్చిన లాభం లేదుతెలంగాణ ప్రాంతంలో సంక్రాంతి పండుగ అనేది తక్కువ- -సంక్రాంతి పండుగ కు కొత్త బట్టలు వేసుకోరుచంద్రబాబు నాయుడు సూచన మేరకు తెలంగాణ రాష్ట్రం లో రేవంత్ రెడ్డి సంక్రాంతి కి చీర ఇవ్వాలని చూస్తున్నారు ఈ కార్యక్రమం లో వీరా నాయక్, బాబు, శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# చండీహోమంలో పాల్గొన్న జిఎం దంపతులు

**ఉద్యోగులు ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు**



మందమర్రి సెప్టెంబర్ 25 (తెలంగాణ తేజ న్యూస్)
దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏరియా జీఎం దంపతులు చండీహోమం లో పాల్గొన్నారు. మందమర్రి ఏరియా కళ్యాణిఖని ఉపరితల గని లోని దుర్గాదేవి ఆలయంలో గురువారం నిర్వహించిన చండీ హోమం లో ఏరియా జనరల్ మేనేజర్ శ్రీవాణి మనోహర్ దంపతులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దుర్గా దేవి ఆశీస్సులు అందరిపై ఉంటూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను రక్షణ సూత్రాలు పాటిస్తూ సాధించాలని, కార్మికులు ఉద్యోగులు ప్రజలు సుఖ సంతోషాలతో పండుగ వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ్ ప్రసాద్, కెకె ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏం.మల్లయ్య,గని మేనేజర్ కె.రామరాజు, బ్రాంచి కార్యదర్శి, సలేంద్ర సత్యనారాయణ, అసిస్టెంట్ కార్యదర్శి, కంది శ్రీనివాస్, జిఎం కమిటీ నాయకులు సివి.రమణ, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి గోపతి సత్యనారాయణ, కెకె ఓసి పిట్ సెక్రటరీ మర్రి కుమార స్వామి, కార్యకర్తలు, నాయకులు, షిఫ్ట్ ఇన్చార్జి లు, సేఫ్టీ కమిటీ, సభ్యులు మైన్స్ కమిటీ సభ్యుల పాల్గొన్నారు.

# నాణ్యమైన పనిముట్లు కార్మికులకు అందిస్తాం

**సొంత ఇంటి పథకం ఇన్కమ్ టాక్స్ మారు పేర్లపై చర్చలు**

**ఇచ్చిన హామీల దిశగా ఏఐటియుసి అడుగులు - బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ**



మందమర్రి సెప్టెంబర్ 25 (తెలంగాణ తేజ న్యూస్)
సింగరేణి కార్మికులకు నాణ్యమైన పనిముట్లను తెప్పిస్తామని, సింగరేణి కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీల అమలు దిశగా ఏఐటియుసి యూనియన్ పని చేస్తుందని ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ అన్నారు. మందమర్రి ఏరియా కళ్యాణిఖని 5వ గని కార్మికులను గురువారం కలుసుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభాల వాట 35 శాతం చెల్లించాలని గుర్తింపు సంఘం పట్టుబడితే ప్రభుత్వం యాజమాన్యం కలిసి 34 శాతంతో సరిపెట్టిందని చెప్పారు. కాంట్రాక్టు కార్మికులకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తే 5500 ఇచ్చి చేతులు దులుపుకుందని ఆరోపించారు. కార్మికుల సొంతింటి పథకం పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు మారుపేర్ల మార్పు, నూతన గనుల ఏర్పాటుకు దసరా అనంతరం యూనియన్ చర్చల్లో ప్రస్తావిస్తామన్నారు. కేకే 5 గనిలో నాణ్యమైన పనిముట్లు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని స్ట్రక్చర్ సమావేశాల్లో మాట్లాడి నాణ్యమైన పనిముట్లు తెప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, పంగ చంద్రశేఖర్, బుక్య రాజేందర్, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులైన వారసులకు క్లరికల్ పోస్టులు

**డిప్యూటీ సీఎల్సీ సమక్షంలో ఒప్పందం**

మందమర్రి సెప్టెంబర్ 25 (తెలంగాణ తేజ న్యూస్)
గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ విషయంపై గురువారం హైదరాబాద్ విద్యానగర్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్ గా మాత్రమే పనిచేసే అవకాశం దక్కేది. 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా (మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్), ఐటీఐ (ఎలక్ట్రికల్, ఫిట్టర్, వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు. వీరితో పాటు ఇతర డిగ్రీలు కలిగిన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టుల్లో నియామకం కల్పించాలని సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసిన విజ్ఞప్తి పై జూన్ 27 న జరిగిన డైరెక్టర్ (పా) స్థాయి 51 వ నిర్మాణాత్మక సమావేశంలో చర్చించడం జరిగింది. సంస్థ సీఎండీ బలరామ్, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు 2025 సెప్టెంబర్ 5న సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో మరోమారు చర్చల అనంతరం త్రైపాక్షిక ఒప్పందానికి అంగీకరించడం తో గురువారం తాజా ఒప్పందం కుదిరింది. గని ప్రమాదంలో మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలో ఏదైనా ఇతర డిగ్రీ అర్హత ఉన్న వారు గ్రేడ్ 3 క్లర్కు పోస్టు కు అర్హులు అవుతారు. సంస్థలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరికోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుంది. పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్కు పోస్టులో నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులకు జనరల్ అసిస్టెంట్ (కేటగిరీ-1) గా ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) బిశ్వ భూషణ్, జిఎం (యూజి మైన్స్) వై.రఘు రామి రెడ్డి, జిఎం (పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(హెచ్ఆర్డి) టి.వెంకట రామ రెడ్డి, జిఎం (సివిల్) డి.వెంకటేశ్వర్లు, జిఎం (ఎంఎస్) రవి బొజ్జా, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, నాయకులు ఎం.రంగయ్య, కె.వీరభద్రయ్య, ఎం.సమ్మయ్య, మద్ది ఎల్లయ్య, వై.వి.రావులు పాల్గొన్నారు .

# పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) సెప్టెంబర్ 25,**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ పూర్వ సంస్థ భారతీయ జన సంఘ నాయకులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండి కూడా అతి సామాన్య జీవనాన్ని ,క్రమశిక్షణతో, నియమ నిబంధనలతో గడిపారని అన్నారు. వారి యొక్క ఆ కార్యపద్ధతి స్ఫూర్తిగా అనేకమంది కార్యకర్తలు నాయకులు తయారయ్యారని అన్నారు. వారు ఉన్నత విద్య పూర్తి చేసుకున్న తర్వాత దేశమాత సేవలో ప్రచారక్ గా పనిచేసి , తదుపరి జన సంఘనికి వచ్చారని అన్నారు. నేటి భారతీయ జనతా పార్టీకి వారు నిర్వచించిన ఇంటిగ్రల్ హ్యూమనిజం, అంత్యోదయ వంటి సిద్ధాంతాలు నేటి సమాజంలో ఎంతో మేలు చేశాయని అన్నారు. జాతీయ స్థాయి నాయకులుగా ఉండి వారు చివరి దశలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారని అన్నారు. వారి మృతి నేటికి మిస్టరీగానే ఉండిపోయిందని అన్నారు. నాటి తరానికి నేటి తరానికి స్ఫూర్తినిచ్చి క్రమశిక్షణ నిబద్ధత తెలియజేసిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయనికి నివాళి అర్పించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్ , జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రల సంతోష్, మండల ఉపాధ్యక్షులు చిమ్మనగొట్టు శ్రీనివాస్, భూత్ అధ్యక్షులు మిట్టపల్లి మధు, పినికాశి అనిల్, కనకయ్య, శేఖర్ ,మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# మద్యం షాపుల రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు

**జిల్లాలో మొత్తం 48 దుకాణాలు - గౌడ్లకు 9 ,ఎస్సీలకు 5 కేటాయింపు - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**రాజన్న సిరిసిల్ల, తెలంగాణ తేజ) సెప్టెంబర్ 25**
,జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ప్రకారం రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. నూతన మద్యం దుకాణాల కోసం రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎక్సైజ్ శాఖ, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో డ్రా ను గురువారం కలెక్టర్ చేపట్టారు జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని కలెక్టర్ వెల్లడించారు. రౌండ్ల వారిగా డ్రాను తీశారు. ఎస్సీలకు డ్రా పద్ధతిలో వచ్చిన దుకాణాల నంబర్లు 14, 28, 34, 40, 43 గౌడ్లకు డ్రా పద్ధతిలో వచ్చిన 9 దుకాణాల నంబర్లు 02,15,17, 18, 33,36,38,46,48 రేపటి నుంచి.ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్ ,అప్లికేషన్లు స్వీకరించనున్నారు అప్లికేషన్లు ఇచ్చేందుకు ఆఖరి గడువు వచ్చే నెల(అక్టోబర్) 18వ తేదీ కాగా, వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారు.



డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌కు నూతన లోగో ఆవిష్కరణ

**నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన సీపీ గౌష్ ఆలం ఐపీఎస్**




**కరీంనగర్ క్రైమ్ తేజ:**
కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్, కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌కు ప్రత్యేకంగా రూపొందించిన నూతన లోగోను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ లోగోను ఇకపై రాష్ట్ర పోలీసు లోగోతో పాటు పోలీసుల యూనిఫామ్‌పై ధరించవచ్చని కమీషనర్ తెలిపారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ తర్వాత సొంత లోగోను కలిగి ఉన్న నాలుగో కమీషనరేట్‌గా కరీంనగర్ నిలిచిందని ఆయన పేర్కొన్నారు.అనంతరం, సమావేశంలో పాల్గొన్న అధికారులకు కమీషనర్ గౌష్ ఆలం పలు కీలక సూచనలు చేశారు. పిటిషన్ల పరిష్కారం: పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేసి, ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ: సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శించి సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలన్నారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ: ఎస్.హెచ్.ఓ.లు పోలీస్ స్టేషన్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువగా: డివిజన్‌ను సెక్టార్లు, సబ్-సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కి ఒక ఇన్‌ఛార్జ్‌ని నియమించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. నిఘా: రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని, మాదక ద్రవ్యాలు, అక్రమ ఇసుక రవాణా, పీ.డీ.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. అవగాహన కార్యక్రమాలు: గంజాయి నిర్మూలన కోసం పాఠశాలలు, కళాశాలల్లో 'యాంటీ డ్రగ్ కమిటీలను' ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు. ట్రాఫిక్ మరియు కమ్యూనిటీ పోలీసింగ్: రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, హైదరాబాద్‌లో అమలు చేస్తున్న ట్రాఫిక్ నివారణ చర్యలను అనుసరించాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ (పరిపాలన), భీంరావు (ఏ.ఆర్.), పలువురు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 27న ఆర్ ఆర్ ఆర్ భూ నిర్వాసితుల చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి సిపిఎం,



**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 25 తెలంగాణ తేజ న్యూస్ :**
వికారాబాద్ జిల్లా పరిధిలోని 4మండలలో 23గ్రామాలలో ఆర్ ఆర్ ఆర్ రోడ్, ఏరియల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న భూ బాధితులతో చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నాం. భూ నిర్వాసీతుల అందరూ పాల్గొనాలి. వికారాబాద్ మండల పరిధిలోని పులుమామిడి పిరంపల్లి చించల్ పెట్ గ్రామాలలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ బృందం పర్యటించి భూ నిర్వాసితులతో మాట్లాడ్డం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ ఆర్ ఆర్ ఆర్ రోడ్ ఏరియల్ రింగ్ రోడ్ లో ప్రభుత్వం పేదల రైతుల భూములు బలవంతపు భూ సేకరణ చెయ్యవద్దు. రైతులు కోరుకుంటేనే భూములు తీసుకోవాలి లేదా రైతులు వద్దంటే బలవంతపు భూ సేకరణ తీసుకోవద్దు అన్నారు. గతంలో ప్రభుత్వాలు అనేక ప్రాజెక్టుల పేరుతో భూములు తీసుకుంటే భూ సేకరణ చట్టాలు అమలు చెయ్యలేదు. ఈ ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టం అమలు చెయ్యాలనీ కోరుతున్నాము. ఆర్ ఆర్ ఆర్ భూ బాధితుల పోరాటంలో సిపిఎం పార్టీ ఎల్లపుడు మద్దతు ఉంటుందన్నారు. ఈ పోరాటంలో రైతులు భూ బాధితులు పాల్గొనాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రైతులు కృష్ణారెడ్డి, కాలే సురేందర్, కాలే శ్రీను, నర్సింలు బాలరాజు రామచంద్రయ్య, జంగయ్య, సత్యనారాయణ, సుభాన్ నరసింహ రెడ్డి, మల్లయ్య సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డీపీఆర్ఓ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) సెప్టెంబర్ 25**



,రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ)వీ శ్రీధర్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధికారుల మిత్రుల సంఘం వాట్సాప్ గ్రూప్ నందు ఓ కార్టూన్ డీపీఆర్ఓ షేర్ చేసిన విషయమై ప్రస్తావిస్తూ కలెక్టర్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# హెచ్-1బీ వీసా లాటరీకి స్వస్తి, నిబంధనలు మరింత కఠినతరం

**,అంతర్జాలం ,సెప్టెంబర్ 25:**
అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం హెచ్-1బీ వీసా విధానంలో మరోసారి సంచలన మార్పులు తీసుకువచ్చింది. ఇటీవలే వీసా ఫీజును ఏకంగా 1 లక్ష డాలర్లకు (దాదాపు రూ. 88 లక్షలు) పెంచిన అమెరికా.. ఇప్పుడు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో లాటరీ విధానానికి స్వస్తి చెప్పాలని నిర్ణయించింది. దానికి బదులుగా అత్యధిక నైపుణ్యం, అధిక వేతనం పొందే విదేశీ ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వాలని హోంల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ (డీహెచ్ఎస్) ప్రతిపాదించింది. ప్రస్తుతం కొనసాగుతున్న లాటరీ పద్ధతిలో అదృష్టం ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. కానీ ఇకపై ఆ స్థానంలో వేతనం, నైపుణ్యం ఆధారంగా వీసాలు జారీ చేయాలని డీహెచ్ఎస్ ఆలోచిస్తోంది. ఈ కొత్త విధానంలో దరఖాస్తుదారులను వారి నైపుణ్య స్థాయి, వేతనాన్ని బట్టి 'వేజ్ లెవెల్ 1' నుంచి 'వేజ్ లెవెల్ 4' వరకు నాలుగు విభాగాలుగా వర్గీకరించాలని ప్రతిపాదించారు. దీని ద్వారా అత్యధిక నైపుణ్యం, వేతనం ఉన్న అభ్యర్థులకు అత్యధిక ప్రాధాన్యత లభిస్తుంది. ఉదాహరణకు 'వేజ్ లెవెల్ 4'లో ఉన్న అభ్యర్థి పేరు నాలుగు విభాగాలలోనూ ఉంటుంది. దీనివల్ల అతనికి వీసా పొందే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. హెచ్-1బీ వీసా ఫీజు విపరీతంగా పెరగడంతో అమెరికాలోని టెక్ కంపెనీలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాయి. హెచ్-1బీతో పోలిస్తే చాలా తక్కువ ఖర్చుతో లభించే ఎల్-1 (అంతర్-కంపెనీ బదిలీ), ఓ-1 (అసాధారణ నైపుణ్యాలు) వీసాలకు ఇకపై డిమాండ్ పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు

# మావోయిస్ట్ అగ్రనేత ( కోస ) మృతదేహానికి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు





**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) సెప్టెంబర్ 25,**
గత మూడు రోజుల క్రితం చత్తీష్ గడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబుజ్గడ్ అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్లో మరణించిన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లె గ్రామానికి చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ కడారి సత్యనారాయణ రెడ్డి అలియాస్( కోస ) మృతదేహాన్ని స్వగ్రహం లో సందర్శించి భౌతిక కాయానికి నివాళులార్పించిన తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రవీణ్ జే టోనీ, అనంతరం టోనీ మాట్లాడుతూ, కోస ,బడుగు బలహీన వర్గాల కోసం, కార్మికులకు అండగా, ఆదివాసుల తెగల అభ్యున్నతికి పేత్తందారీ వ్యవస్థ పైన పోరాటం కోసం కన్నవారిని ఉన్న ఊరిని విడిచిపెట్టి గత నలభై ఐదు సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసిన నాయకుడని పేర్కొన్నారు కామ్రేడ్ (కోస) మృతి తీరని లోటని అన్నారు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఆపరేషన్ కగారి పేరుతో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కంచే చేను మేస్తున్న తీరుగా ప్రవర్తిస్తుందంటూ మండిపడ్డారు దేశానికి ముప్పు గా ఉన్న టెర్రరిస్టులను విడిచి పెట్టీ దేశ పౌరులైన వారిని పేదలకు అండగా ఉన్న వారిని, కార్పొరేట్ విదానానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిని హతమార్చడం బాధాకరం అంటూ ఆవేదన వ్యక్తం చేసారు కోస మృత దేహానికి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నేరల్ల నరసింగం, డైరెక్టర్లు కళ్లేపల్లి తిరుపతి రెడ్డి,ఆరేపల్లి బాలు, నాయకులు లింగాల భూపతి, భైరనేని రాము, మునిగిల రాజు, సుద్దాల శ్రీనివాసు, చెన్నమనేని ప్రశాంత్, కడారి సునీల్ రెడ్డి, మిరల శ్రీనివాస్ వేల్పుల సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు